మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 115 | 22 ఆదివారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




02

# ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు

కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి

అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు



# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

## డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం

## రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్

**న్యూఢిల్లీ,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. '

మిగతా 2లో



# దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు మోదీయే

## ఈద్ ర్యాలీలో మమత బెనర్జీ వ్యాఖ్యలు

**కోల్‌కతా,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు ప్రధాని మోదీయే అని విమర్శించారు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో శనివారం జరిగిన ఈద్ ర్యాలీలో మమత పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోదీపై, బీజేపీపై విమర్శలు గుప్పించారు. 'దేశంలో అతిపెద్ద చొరబాటుదారుడు మోదీ. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం. బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ. మీ ఓటు హక్కును మోదీ తీసుకోకుండా చూస్తా. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని కాపాడేందుకు పోరాడుదాం. కొందరు ప్రజల ఓట్లు సర్ పేరుతో తీసేశారు. నేను దీనికోసం కోల్‌కతా నుంచి ఢిల్లీ వరకు, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లా. ప్రజల హక్కులకు రక్షణ దొరుకుతుందనుకుంటున్నా. బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా' అని మమత వ్యాఖ్యానించారు. అయితే, మమత వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశ, భయంతో మమత ఇలా ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ నేత శిశిర్ బజోరియా అన్నారు. మమత ఉపయోగించిన భాష సరికాదన్నారు. ప్రధాని మోదీని చొరబాటుదారుడు అని ఎవరు అన్నా వారికి రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఇక, బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడుతాయి.

# అసోంలో ఇక హిమంతకు ఉద్వాసనే

## కాంగ్రెస్ కూటమి గెలుస్తుందన్న గొగోయ్

**గువాహటి,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**



అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లలో పోటీ చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ తెలిపారు. ఐదు పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నట్టు చెప్పారు. బీజేపీ వ్యతిరేక ఓట్లలో చీలిక ఉండకపోవచ్చని, తద్వారా హిమంత బిశ్వ శర్మ సారథ్యంలోని ప్రభుత్వం అధికారం కోల్పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


మిగతా 2లో

# పశు పోషకులకు ఊరట

## రుసుములపై సడలింపులు జారీ

## మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

**అమరావతి,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**



పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపునిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మాట్లాడారు.

మిగతా 2లో...

# గ్యాస్ కొరత నివారణకు కేంద్రం చర్యలు

20శాతం అదనపు కమర్షియల్ గ్యాస్ సరఫరా



02

# ఐటి రంగంలో భారీగా తగ్గిన ఉద్యోగాలు



ప్రభుత్వం సమాధానం చెప్పాలి: కెటిఆర్


**హైదరాబాద్,మార్చి21**

**నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలోని ఐటీ రంగంలో భారీగా ఉద్యోగాలు తగ్గుదలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగాలు తగ్గాయని ప్రభుత్వం ఒక్క వారంలోనే రెండుసార్లు ఒప్పుకోవడం ఆందోళనకరమైన విషయామని అన్నారు.

మిగతా 2లో...

# యుద్ధరీతులు మారుతున్నాయి



- యువత దేశ రక్షణకు నడుం బిగించాలి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

మిగతా 2లో

# జగన్ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా

02

అరసవిల్లి అభివృద్ధి పనులకు రామ్మోహన్ శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

# ఐటి రంగంలో భారీగా తగ్గిన ఉద్యోగాలు

2023లో హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో 9.46లక్షల ఉద్యోగాలు ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ 2026 నాటికి అవి 9.39 లక్షలకు తగ్గాయని ప్రభుత్వం ఒప్పుకుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మొదట మార్చి 16న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సందర్భంగా వెల్లడించారని చెప్పారు. అనంతరం బ్జడెట్ ప్రవేశపెడుతున్న సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారని తెలిపారు.ఐటీ సెక్టార్‌లో గణనీయంగా ఉద్యోగాల తగ్గుదలపై వారం వ్యవధిలోనే ప్రభుత్వం రెండు సార్లు అంగీకరించడం ఆశ్చర్యకరమని కేటీఆర్ అన్నారు. ఐటీ రంగంలో ఈ ఉద్యోగాల తగ్గుదలకు కృత్రిమ మేధస్సు కారణమా? లేదా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా వైఫల్యమా అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

# పశు పోషకులకు ఊరట

రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# నష్టపోయిన మొక్కజొన్న రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

**పంట నష్టంపై వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలి**

**తీవ్ర నష్టంతో గుండె నిబ్బరం కోల్పోతున్న రైతాంగానికి భరోసా కల్పించాలి**

**పంట నష్టం నివేదికలను ప్రభుత్వానికి పంపి పరిహారానికి సిఫారసు చేయాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న రైతులకు తక్షణమే పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో అకాల వర్షం, వడగండ్ల వాన, ఈదురుగాలుల మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులు నష్టపోవడంపై అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. వడగండ్ల వానకు, ఈదురుగాలులకు మండలంలో భారీ స్థాయిలో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని, అప్పులు చేసి సాగు చేసిన రైతులు నేడు తీవ్రంగా నష్టపోయి, దిక్కు తోచని స్థితిలో గుండె నిబ్బరం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులు అనుభవిస్తున్న ఈ దయనీయ స్థితిని ప్రభుత్వం గమనించాలని కోరారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు జరిగిన పంట నష్టంపై సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదికలు అందించడం ద్వారా పరిహారానికి సిఫారసు చేయాలన్నారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని, వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యంతో అతలాకుతలమైన అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జిల్లా సిపిఐ ఆదేశాలమేరకు శనివారం పార్టీ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పరుపర్తి రాజు, దారా శ్రీనివాస్, కంటెం సత్యనారాయణ, శేఖర్, లక్ష్మణ్, మౌనిక, రాంబాబు,ఉమామహేశ్వరి తదితరులు క్షేత్ర స్థాయిలో మొక్కజొన్న చేలను సందర్శించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.



# రంజాన్ పర్వదినం సోదర భావానికి ప్రతీక

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్ మార్చి-21 నేషనలిస్ట్ వాయిస్**

రంజాన్ పండుగను పురస్కరించుకుని సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రం లో శనివారం ముస్లిం మైనార్టీ నాయకులు, ఇళ్లకు వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం గొప్ప విషయం అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో అన్ని మతాలవారు సోదర భావంతో కలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వార్డు కౌన్సిలర్లు గాజుల రాజ మల్లయ్య, ఊట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్,వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్,శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్, జెడ్పిటిసి ఐల రమేష్, ముస్త్యాల రవీందర్,కుమార్ కిషోర్, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, గాజుల హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



మొదటిపేజీ తరువాయి

# జగన్ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా

**అరసవిల్లి అభివృద్ధి పనులకు రామ్మోహన్ శ్రీకారం**

**శ్రీకాకుళం,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్టపోయిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అరసవల్లి ఆలయంలో రూ.4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రూ.4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అసోంలో ఇక హిమంతకు ఉద్వాసనే

**కాంగ్రెస్ కూటమి గెలుస్తుందన్న గొగోయ్**

**గువాహటి,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లలో పోటీ చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ తెలిపారు. ఐదు పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నట్టు చెప్పారు. బీజేపీ వ్యతిరేక ఓట్లలో చీలిక ఉండకపోవచ్చని, తద్వారా హిమంత బిశ్వ శర్మ సారథ్యంలోని ప్రభుత్వం అధికారం కోల్పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అస్సాంలో మొత్తం 126 అసెంబ్లీ స్థానాలు ఉండగా, కాంగ్రెస్ ఇంతవరకూ 94 మంది అభ్యర్థులను ప్రకటించింది.'అస్సాంలోని ఆరు విపక్ష పార్టీలైన కాంగ్రెస్, అస్సాం జాతీయ పరిషత్, రైజోర్ దళ్, సీపీఎం, సీపీఐ (ఎంఎల్), ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ కలిసి పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ 100 మంది అభ్యర్థులను బరిలోకి దింపుతోంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశం ఉండదనుకుంటున్నాం. హిమంత బిశ్వా శర్మ సారథ్యంలోని ప్రభుత్వం అధికారం కోల్పోతుందని ఆశాభావంతో ఉన్నాం' అని గొగోయ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ భాగస్వామ్య పక్షమైన రైజోర్ దళ్‌కు 11 సీట్లను కేటాయించింది. కాగా, అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 23తో ముగియనుంది. ఏప్రియల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. మే 20వ తేదీతో ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుంది.

# కళలను, కళాకారులను ప్రోత్సహించడం సామజిక బాధ్యత

**రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**కళలను కళాకారులకు అండగా ఉంటూ, కళామాతల్లిని ప్రోత్సహించడం సామజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక అంబెద్కర్ సెంటర్ లోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉగాది సంబురాలు -2026 రెండవ రోజు శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో కొత్వాల గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కళాకారులను ప్రోత్సహించే విధంగానే దివంగత కళాకారుడు, ఉద్యమకారుడు గద్దర్ పేరు మీద తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి ఇటీవల పంపిణి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని కొత్వాల అన్నారు. గత 23 సంవత్సరాలుగా ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా గోల్డెన్ స్టార్ వర్ల రికార్డు తెలంగాణా చీఫ్ కోఆర్డినేటర్ పంజా మాలతీ నాయుడు, ప్రముఖ పౌరాణిక నాటక నటులు, నంది అవార్డు గ్రహీత పాకలపాటి రోశయ్య చౌదరి, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు లతో పాటు కొత్వాల ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, మంతపురి రాజు గౌడ్, వేముల కొండలరావు, డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, డాక్టర్ నామ బుచ్చయ్య, టీ లింగమూర్తి, 45 వ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్, చిన్న పండు, చల్లగుండ్ల వీరభద్రం, కట్టి శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

**తిరుమల,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

# యుద్ధరీతులు మారుతున్నాయి

అందులో భాగంగానే సాయుధ దళాలకు అధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశ రక్షణలో యువత కూడా తమ వంతు పాత్ర పోషించాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొగలిగేలా క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం యుద్ధం సరిహద్దులను దాటిందని.. ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలు కూడా జాతీయ భద్రతలో భాగమయ్యాయని అన్నారు. వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుందన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతుండడాన్ని చరిత్రాత్మకమైన ముందడుగు అని అభివర్ణించారు. ఈ నిర్ణయం దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. బాలికా క్యాడెట్లు తమ సామర్థ్యాలను నిరంతరం నిరూపించుకుంటున్నారని, వివిధ రంగాలలో భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.

మొదటిపేజీ తరువాయి

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

**న్యూఢిల్లీ,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవుతాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు..సామాన్యుడి పళ్ళెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# గ్యాస్ కొరత నివారణకు కేంద్రం చర్యలు

**న్యూఢిల్లీ,మార్చి21నేషనలిస్ట్ వాయిస్**

వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించేందుకు చర్యలు చేపట్టిన కేంద్రం.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీలో అదనంగా 20శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. తాజా చర్యతో సంక్షోభ కాలానికి ముందున్న కేటాయింపుల్లో 50శాతానికి చేరినట్లయ్యిందని పేర్కొంది. అయితే, వీటిలో హోటళ్లు, రెస్టరంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీల్లో ఆహారం అందించే కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టరైన వాణిజ్య సంస్థలతోపాటు పీఎన్‌జీ (పైపు ద్వారా గ్యాస్ పంపిణీ) కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికే ఈ అదనపు కేటాయింపు వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. మార్చి 23 నుంచి నుంచి ఈ అదనపు కేటాయింపులు సరఫరా చేస్తామని తెలిపింది. దీంతోపాటు వలస కూలీలకు ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు అందజేయాలని సూచించింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియంశాఖ కార్యదర్శి లేఖ రాశారు.

# రంజాన్ పండుగ సందర్బంగా మైనారిటీ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పగడాల నాగరాజు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, పార్టీ పెద్దల ఇండ్లకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం నగర బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులతో ఆప్యాయంగా కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పగడాల నాగరాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగం, సహనం, ప్రార్థన, సేవాభావానికి ప్రతీక అని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరియు ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, అల్లాహ్ దయాకటాక్షం ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మైనారిటీ సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెంపుల వీరభద్రం, కందాల వీరేందర్, పోలెపొంగు వెంకట్, కోడి వీరబాబు, నన్నెబోయిన నాగరాజు, నగేష్, గుంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కమిటీ నియామకం పట్ల కృతజ్ఞతలు

## మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కీలకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరించినందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అనాదికాలం నుండి పార్టీలో కష్టపడుతున్న అన్ని కుల,మత,వర్గాల వారీగా, ఎన్నికల వాగ్దానం బి సి డిక్లరేషన్ మేరకు ,సామాజిక, రాజకీయ నియమాలను పాటిస్తూ జాబితా తయారు చేయడమైనదని ఆ న్నారు. ఈ సందర్భంలో జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుండి మరికొందరు ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుంచి పనిచేసినవారు ఉన్నారని ముఖ్యంగా యువకులు, మహిళలను మరొక జాబితాగా తీసుకోవాలని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు, వారి సూచన మేరకు కొద్ది రోజులలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి ల సలహా సూచనల మేరకు రెండవ జాబిత్ తయారు చేసి టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పంపుతామని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. అదే విధంగా ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మట్టా రాగమయి లకు.కృతజ్ఞతలుతెలిపారు,ముందు ముందు వారి సహాయ,సహాకారం ఇలాగే ఉండాలని ఆకాక్షించారు.



# ఆయు ఆరోగ్యాలను ప్రసాదించే దే ఉగాది

## పెవిలియన్ గ్రౌండ్ లోని నూతన నడకమార్గం,,విశ్రాంతి గదినిప్రారంభించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**

నడక సాధకులు ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి ప్రసాదం పంపిణీలో ఉగాది పండుగ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ ఉగాది పచ్చడి లోని ఆరు రుచులు మన జీవితానికి సంబంచిన వేననని అన్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామనాథం,రాకం శ్యామ్ బాబు,విజయ్,, దామోదర్ రెడ్డి,కోటయ్యవెంకట్ ,వెంకటేశ్వరావు ,,గోవర్ధన్ ,వీరభద్రం,పద్మ,రాణి, మాధవి కళ్యాణి లు పాల్గొన్నారు..బ్యాడ్మింటన్ క్రీడాకారులు కూడా మరిన్ని సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు.. రాకం శ్యామ్ బాబుసెక్రటరీ..పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్,కమిటీ



# భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ మహోత్సవం

## డాక్టర్ తుమ్మల యుగంధర్‌కు ఆహ్వానం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21:**

లోక కల్యాణార్థం ఖమ్మం నగరంలోని 58వ డివిజన్ పరిధిలో ఈనెల 27వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పవిత్ర వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సామాజిక వేత్త డాక్టర్ తుమ్మల యుగంధర్ ని డివిజన్ నాయకులు కూచిపూడి శ్రీనివాసరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఆహ్వానం అందజేత స్థానిక నాయకుడు కూచిపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకుల బృందం డాక్టర్ యుగంధర్‌ను కలిసి, కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి ఏటా డివిజన్ భక్తజనుల సహకారంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలో ఈసారి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిపై డాక్టర్ యుగంధర్ సానుకూలంగా స్పందిస్తూ.. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడం పుణ్యఫలమని, తాను తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు.శ్రీ సీతారామచంద్రస్వామి ప్రత్యేకత భారతీయ సంస్కృతిలో శ్రీరాముడు మర్యాదా పురుషోత్తముడిగా, ఆదర్శవంతుడైన రాజుగా కొలవబడతాడు. సీతారాముల కళ్యాణం కేవలం ఒక దైవకార్యం మాత్రమే కాదు, అది ధర్మ స్థాపనకు, లోక శాంతికి ప్రతీక."ప్రజారంజక పాలన"కు మారుపేరుగా నిలిచిన రాముడి కళ్యాణ వేడుకను జరుపుకోవడం వల్ల సమాజంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయని భక్తుల నమ్మకం.




# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబరూ గా గెలుపొందిన

## - G కిరణ్ కుమార్ ని సిరిసిల్ల మరియు వేములవాడ న్యాయవాదులు ఘనంగా సన్మానించడం జరిగింది

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధిమార్చి 21**

ఇట్టి కార్యక్రమంలో దీ.రవీందర్ రావు ,నాగుల సత్యారాయణ, కిషోర్ రావు, విద్యాసాగర్ రావు,వరద మారుతి సజ్జనం అనిల్ కుమార్, తంగళ్ళపల్లి వెంకటి, వాతపు మౌళి మరియు నడిగొట్ల హరికృష్ణ అదే విధంగా స్టేట్ బార్ కౌన్సిల్ మెంబెరూ గా గెలుపొందిన పొన్నం అశోక్ గౌడ్ ని , హనుమంత రెడ్డి, మరియు ఎ. సునీల్ గౌడ్ ను కలిసి సన్మానించడం జరిగింది.




# పటాన్‌చెరులో ఘనంగా రంజాన్ వేడుకలు

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణ పరిధిలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.పటాన్ చేరు మైనార్టీ నాయకులు ఇజాజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కార్మిక నాయకులు నర్ర బిక్షపతి, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ పృథ్వీరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో శాంతి, ఐక్యత, సహనం మరింత బలపడాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం మనుషుల మధ్య ప్రేమ, దయ, సహకారం పెంపొందించే పవిత్ర సమయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గంప ఆంజనేయులు, నాగసాని రమేష్, నాగసాని నాగరాజు, గోవుల అశోక్, మహమ్మద్ ఇక్బాల్ పాషా, మండపం ఆంజనేయులు, నాగసాని నరేందర్, కోటముల రాజు, రిపోర్టర్ విజయ్ కుమార్, బేకరీ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

## పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

## శ్రీరాముల సంజన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు.

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 21**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా విద్యా వ్యతిరేకమైనదని బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీరాముల సంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు వస్తాయని ఎదురు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మర్చిపోయిన పరిస్థితి ఉంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9వేల కోట్లకు పైగా పెండింగ్లో బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న దానిపైన ఎలాంటి ప్రస్తావన అసెంబ్లీ సమావేశాలలో లేదు కావున తక్షణమే రాష్ట్ర బడ్జెట్ని సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రేవతి శ్రావ్య శరణ్య విక్రమ్ మనోజ్ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## - గార్ల బయ్యారం సీఐ రవీందర్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 21.**

డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు.బయ్యారం మండలం బాలాజీపేట పంచాయతీలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు,గుట్కాలు వాడకం ప్రమాదకరమన్నారు.విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సీఐ సూచించారు. బ్యాంక్ ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహనదారులు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చెయ్యరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, సర్పంచ్ పార్వతి,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ది దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్దరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్దాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి.

# రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, సోదరభావానికి ప్రతీక

భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ సంస్కృతికి అసలైన నిదర్శనం
పండుగలు మనుషుల మధ్య ప్రేమను, ఐక్యతను పంచుతాయి
గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుందాం
నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
నిరుపేద ముస్లింకుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత
ప్రార్థనా మందిరాల మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కేటాయింపు
ఖబ్రస్తాన్ల రక్షణ, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం
కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
రంజాన్ ప్రేత్యేక ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

కొత్తగూడెం రంజాన్ పర్వదినం క్రమశిక్షణకు, సోదరభావానికి ప్రతీక అని, ఈ పండుగ సమాజంలో శాంతిని వెల్లివిరియజేస్తుందని, రంజాన్ కేవలం ముస్లిం సోదరుల పండుగే కాకుండా సమస్త మానవాళికి ఒక సందేశమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం నియోజకవర్గ పరిధిలోని పలు మసీదులు, ఈద్గాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన, వారికి హృదయపూర్వక ఈద్ ముబారక్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం నేర్పిన త్యాగ నిరతి, దాతృత్వం ఏడాది పొడవునా కొనసాగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని మసీదులు, ఈద్గాలు అదేవిధంగా ఖబ్రస్తాన్ల అభివృద్ధిపై తనకు ప్రత్యేక దృష్టి ఉందని, వాటి పునర్నిర్మాణానికి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ఫలాలను ప్రతి పేదవాడికి చేరేలా చూస్తానని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో అన్ని మతాల వారు సోదరభావంతో కలిసి ఉండాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు ముత్యాల విశ్వనాథం, పూర్ణచందర్ రావు, సాయిబాబా, యు రాహుల్, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, అబీద్ హుస్సేన్, ఉమర్ ఫరూక్, జహంగీర్, అమీర్ ఖాద్రి, అబ్దుల్ కరీమ్, జుబేర్, జావేద్, కార్పొరేటర్లు ఏ సాయిబాబా, విశ్వేశ్వర్ రావు, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, జి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై చంద్రశేఖర్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు వొడితల ప్రణవ్

**హుజురాబాద్/ఇల్లందకుంట 21 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో శనివారం ఉదయం బలవన్మరణానికి పాల్పడిన ఎస్సై చంద్రశేఖర్ పార్థివదేహానికి కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమ యాత్రలో వారు స్వయంగా పాల్గొన్నారు.కరీంనగర్ పట్టణంలోని 2వ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న చంద్రశేఖర్ మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం నుండి తక్కువ వ్యవధిలో ఇద్దరు వ్యక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమని వారు ఆవేదన చెందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సీతంపేట గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా హిరాసుక్క జయంతి వేడుక

### మర్మోగిన ఆదివాసీ పర్ధన్ పురోహిత్ జాతికిర్తి

**దండేపల్లి మార్చ్-21(నేషనలిస్ట్ వాయిస్ )**

గోండిధర్మగురు సద్గురు సంత్ శ్రీ హిరాసుక్క జయంతి వేడుక శనివారం మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గద్దేరేగాడి శంకరి గార్డెన్ లో ఆదివాసీ పర్ధన్ పురోహిత్ సంఘం జిల్లా అధ్యక్షులు పెంద్రం తిరుపతి ఆధ్వర్యంలో సప్రదాయాకంగా ఘనంగా నిర్వహించారు ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ హిరాసుక్క జీవిత చరిత్ర రాబోయే తరానికి తెలియజేసే విధంగా కార్యమాలు చేయాలనీ పర్ధన్ కుల అభివృద్ధి కై ప్రభుత్వనికి తమ జాతి గొంతు వినిపిచాలని దానికి పర్ధన్ పురోహిత్ జాతి ఐక్యతగా ఉండి ముందుకు సాగాలని ఐక్యంగా ఉండే సాధించలేనిది ఏది లేదని జిల్లా లోని ప్రతి పర్ధన్ జాతి కోసం సహకరించాలని అన్నారు ముందుగా ఆదివాసీ పర్ధన్ పురోహిత్ సంకృతి సప్రదాయాలతో వాయిధ్యాల నడుమ ర్యాలీ నిర్వహించి గార్డెన్ కు చేరుకొని ధర్మాగురు శ్రీ హిరాసుక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు మహిళల నృత్యలు అందరిని ఆకట్టుకున్నాయి ఈకార్యక్రమంలో పర్ధన్ సంఘం సభ్యులు మాడవి శంకర్ సుధాకర్ సంగీత ఆడాయి కాంతారావు మార్చాకి సుధాకర్ విలాస్ వెంకటేష్ ఉదవ్ జంగు సంపత్ కిషన్ గణేష్ కుడిమెత రవి లక్ష్మణ్ సాగర్ మహాదు అనంత్ రావు అచ్యుత్ రావు దాసు మన్మోహన్ కృష్ణ మహిళాలు తదితరులు పాల్గొన్నారు









## భవిష్యత్తుకు భరోసా రాష్ట్ర బడ్జెట్ - సూరం సుధాకర్ రెడ్డి



**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 21.**

తెలంగాణ శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై బయ్యారం కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.మన ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని అన్నారు.రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు.ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ,విద్యుత్,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు,రాజీవ్ విద్య వికాసానికి,వైద్య ఆరోగ్య శాఖకు,ఎస్సీ,ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద యెత్తున నిధులు కేటాయించిందని, అలాగే ఆరు గ్యారంటీల అమలుకు పద్దులో 50వేల కోట్లు అధిక మొత్తం కేటాయించారన్నారు.అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారని తెలిపారు..అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని సుధాకర్ రెడ్డి అన్నారు.

# విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

-బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిమచ్చ రమేష్

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రులు దగ్ధం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు .స్థానిక గీతా భవన్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రం లో బడ్జెట్ పతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ాాాఖీ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుందని కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22% మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని రమేష్ అన్నారు . ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లుచాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 400 కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటని రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు. కేటాయించడం తగదు. అని యంగ్ ఇండియా




సమీకృత గురుకులాలు. సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి. సంక్షేమ వసతి గృహాలు. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదుఅన్నారు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30%అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నునావత్ శ్రీనివాస్ నాయక్ ఎస్ఎఫ్ నగర్ ఉపాధ్యక్షుడు కసిరెడ్డి సందీప్ రెడ్డి ఖఐంట నగర సహాయ కార్యదర్శి బోయిని విష్ణువర్ధన్ నాయకులు సంపత్ సాయి కృష్ణ అశోక్ అభి తదితరలు పాల్గొన్నారు...

# తల్లి లాంటి అడవిని కాపాడుకుందాం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 21, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం,మణుగూరు మండలా లలో ఫారెస్ట్ అధికారులు సిబ్బంది ప్రపంచ అడవి దినోత్సవం సందర్భంగా అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ నినాదాలు చేస్తూ పరిసరాల అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవులు ప్రకృతి సమతుల్యతకు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.





# అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ లు

పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం సోదరులు

**( నేషనలిస్ట్ వాయిస్) మార్చి 21, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని మంచి కంటి నగర్ ఈద్గా ప్రాంగణంలో మరియు అమ్మగారిపల్లి ఈద్గాలో మండలంలోని ముస్లిం సోదరులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నమాజులు చేశారు. ఈ సందర్భంగా మత గురువు నాసిర్ సుభాని ప్రసంగిస్తూ... గత 1400 సంవత్సరాల క్రితం రంజాన్ మాసంలో షబేఖదర్(27)వ రోజున ఖురాన్ అవతరించిన సందర్భంగా రంజాన్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత మరియు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముస్లిం సోదరులు నెల రోజులపాటు కటోరమైన ఉపవాస దీక్షను ఉదయం సహారితో ప్రారంభించి సాయంత్రం ఇఫ్తార్ వరకు కనీసం మంచినీరు త్రాగకుండా ఉమ్మి మింగకుండా ఉపవాస దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ ఉపవాస దీక్ష వలన ఆకలితో ఉన్న పేదవారి ఆకలి బాధ తెలుస్తుందని తద్వారా ఆకలితో అలమటిస్తున్న పేదవారికి ఆకలి తీర్చే విధంగా దాన, ధర్మాలు చేయటానికి దోహదపడతాయని తెలిపారు. ఇందులో భాగంగా 1,24,000 మంది ప్రవక్తలలో చివరి ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గాలలో భాగంగా...5 పూటల నమాజ్, కుర్బానీ, జకాత్,ఫిత్ర, జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్ర చేపట్టడం అనే వారు సూచించిన మార్గాలను ప్రతి ముస్లింలు తప్పకుండా పాటించి ఇతరులతో సోదర భావంతో మెలుగుతూ, విరివిరిగా దానధర్మాలు చేస్తూ, పరమత సహనం పాటిస్తూ, తోటి వారికి సహాయ, సహకారాలు అందిస్తూ, యావత్ ప్రజలందరూ సుఖసంతోషాలు తో జీవించాలని, ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ )శుభాకాంక్ లు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు పిల్ల పాపలతో అలింగనం చేసుకుంటూ, ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలియజేసుకున్నారు. అదేవిధంగా జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈద్గాలో పండగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... జామా మసీద్ కమిటీ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు, మతగురువులు,మస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మతాలకు అతీతంగా ఉద్యోగులదంతా ఒకటే కుటుంబం - ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**

ఖమ్మం: నెలరోజులపాటు పవిత్ర ఉపవాస దీక్షను పూర్తి చేసుకుని ఈద్-ఉల్-ఫితర్ పండుగను చేసుకుంటున్న ముస్లిం సోదరుల కుటుంబ సభ్యులను రంజాన్ పర్వదిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీ జి జె ఏ సి సెక్రటరీ జనరల్, టీ ఎన్జీ ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మరియు మరియు ఖమ్మం జిల్లా టీజీవో, టీఎన్జీవో నాయకులు పవిత్ర రంజాన్ పర్వ దినోత్సవం సందర్భంగా ముందుగా టిఎన్జీవో కాలనీలోని ఈద్గాని సందర్శించి అభివృద్ధికి పలు సూచనలు చేశారు, అనంతరం టిజీవో మాజీ అధ్యక్షులు, ఎస్కే ఖాజా మియా, ప్రొఫెసర్ ఎండి జకీరుల ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎండి ముజాహిద్దీన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్ కే అలీం, తిగ్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నయం, డ్రైవర్ సంఘం హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఎస్ కే సలీం, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అస్లాం, వైస్ ప్రెసిడెంట్ గఫూర్, ఎస్ టి ఓ షబ్బీర్ పాష, షామీద్దీన్, పాషా మీయ, యాకూబ్ పాషా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్, డిపిఓ సలీం, ఖమ్మం జిల్లా వివిధ ఉద్యోగ సంఘ బాధ్యుల ముస్లిం కుటుంబాలను సందర్శించడం జరిగింది , ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ పవిత్ర మాసంతో, ప్రతి ఒక్కరూ మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని తోటివారి పట్ల సోదరి భావాన్ని కరుణ సహాయ గుణాన్ని అలవర్చుకోవాలని, ఈ అంశాలని రంజాన్ ద్వారా మనకు తెలుసుకోవాల్సిన ముఖ్యంశాలను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టీ ఎన్జీ ఓ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, టీ ఎన్జీ కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీ ఎన్జీ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డా. పి. విజయ్ కుమార్, టీ ఎన్జీ ఓ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, టీ ఎన్జీ ఓ సంయుక్త కార్యదర్శి, బి. చంద్రశేఖర్, ఇ. కోనార్, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రుక్మారావు, డ్రైవర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు , మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, కార్యదర్శి గోపాల్ రావు, టీఎన్జీవోస్ నాయకులు ఎర్ర రమేష్ , హనుమకొండ మెడికల్ అండ్ హెల్త్ ఏవో రమేష్ బాబు, మరియు ఖమ్మం జిల్లా డ్రైవర్స్ సంఘ కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు కిరణ్ కుమార్, వెంకన్న, శ్రీనివాస రావు, నాగేశ్వరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతి**

రంజాన్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని గోపాల్పేట రోడ్ లో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకుంటారని రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో నిష్టగా ముస్లిం సోదరులు మాసము మొత్తం ప్రార్థనలు చేసుకుని రంజాన్ పండుగ రోజున ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి కుల మతాలకతీతంగా ఈ పండగలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకోవడం ఐక్యతకు మారుపేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సార్ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం గౌడ సంఘం బీఆర్ఎస్ నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్

- రూ.3. 24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12, 511 కోట్ల రూపాయలేనా

- ఇదెనా కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు చెప్పిన సామాజిక న్యాయం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలను కేటాయించి బీసీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని గౌడ సంఘం ఖమ్మం జిల్లా బాధ్యులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లను కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి బీసీలను నట్టెట్ట ముంచిందని మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందన్నారు. బీసీ సబ్ ప్లాన్, బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని బాలకృష్ణ గౌడ్ ఆగ్రహం చేసారు,

# పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 21, పినపాక ప్రతినిధి.**

ఉపవాస దీక్షలతో మనసును శుద్ధి చేసుకుంటూ, శాంతి, సహనం, దానం, క్షమ వంటి మహత్తర విలువలను ఆచరిస్తూ పవిత్రతను పొందే ఈ పుణ్యమయమైన రంజాన్ మాసం సందర్భంగా... అల్లాహ్ తాలా ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నిత్యం వెల్లివిరియాలని, మీరు చేసే ప్రతి ప్రార్థన, ప్రతి ఉపవాసం ఫలప్రదం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.ఈ పవిత్ర కాలంలో మనమంతా సోదరభావంతో, ఒక్కరికొకరు తోడ్పాటుగా నిలుస్తూ, సమాజంలో ప్రేమ, ఐక్యత, మానవత్వం మరింత పెంపొందించుకోవాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులందరికీ యస్, కె, టి సంస్థ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

రంజాన్ ముబారక్.

**యస్, కె, టి గ్రూప్స్ దోసపాటి పిచ్చేశ్వరావు.**

# నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబానికి సాయం

## - కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

**సుల్తానాబాద్ మార్చి-21 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పవిత్ర రంజాన్ పురస్కరించుకొని రంజాన్ పర్వదినాన ముస్లిం మిత్రుల సలహా మేరకు కులమతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీ నిరుపేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి రెండు వేల రూపాయలు, మూడవ వార్డ్ కౌన్సిలర్ కందునూరి సమతకుమార్ ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



# సూరారం ఈగ్దా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

## గ్రామ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు

**చిన్న శంకరంపేట నేషనలిస్ట్ వాయిస్ మార్చి21 శనివారం**

చిన్న శంకర్పేట మండల పరిధిలోని గ్రామంలో ఈగ్దా ముస్లిం సోదరులు సామూహికంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ముస్లిం సోదరులు సామాజిక ఐక్యతకు ప్రతీక గా ముస్లిం సోదరులు కలిసి మెలసి నిష్టతో ప్రార్థనలు చేస్తారు ఇది ఐక్యత సోదర భావానికి ప్రత్యేక చిహ్నంగా ప్రతిబింబంగా కనిపిస్తుంది రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నెలరోజుల కఠిన ఉపవాసాల అనంతరం మసీదులు ఈగ్దా ల వద్ద ప్రత్యేక నమాజ్ చేస్తారు పండుగ వేడుకల భాగంగా తెల్లవారుజామున కొత్త దుస్తులు ధరించి శాంతి సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేసి అనంతరం ఒకరినొకరు అలింగనమం చేసుకుంటూ ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకుంటారు ఉపవాసాలతో రంజాన్ నెల మొత్తం రాత్రి సమయంలో ప్రత్యేకంగా చేసే ప్రార్థనలు అల్లా కరుణాకటాక్షాల కోసం ప్రజల కుటుంబ శ్రేయస్సుకోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు పేదలకు దానధర్మాలు చేయడం రంజాన్ పండుగ యొక్క ప్రత్యేక ఆచారం ప్రత్యేక ప్రార్థనలలో మత పెద్దలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు



# త్వరలోగాంధీభవన్ ముట్టడి

## రాష్ట్రంలో ఉన్న యాదవులందరూ తరలిరావాలి

## జాతీయయాదవ హక్కుల పోరట జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ఆల్విన్ కాలనీ.**

తెలంగాణ రాష్ట్రం లో 20 శాతం ఉన్న యాదవులకు 5 వేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ,రాష్ట్ర గొర్రెలు ,మేకల ఛైర్మన్ , మంత్రి పదవి .కోకాపేటలోని యాదవ భవన్ నిర్మిస్తామని నమ్మబలికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసి మూడు ఏండ్లు అయినా ఇంత వరకు వాటి ఊసే ఎత్తలేదు.ఎన్నోసార్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇచ్చినా కూడా ఇంత వరకు ప్రభుత్వం స్పందించలేదు.రెండు మూడు రోజుల్లో వీటి గురించి ప్రకటన రాకపోతే గాంధీభవన్ లో నిరాహార దీక్ష చేస్తామని 33 జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో యాదవులు పాల్గొని గొర్రెలు బర్రెల తో గాంధీ భవన్ ముట్టడిస్తామని జాతీయ యాదవ హక్కుల పోరాట జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ యొక్క సమావేశానికి తెలంగాణ రాష్ట్ర లో ఉన్న యాదవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మన యొక్క హక్కులను కాపాడుకోవాలని న్యాయబద్ధమైన వాగ్దానాలు నెరవేర్చాలని యాదా సంఘం తరఫున ప్రతి ఒక్కరు కదలి రావాలని జాతీయ యాదవ కుల సంఘం తరఫున కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్ గారి ఆధ్వర్యం లో రాష్ట్ర ఆఫీసు హబ్సిగూడలో జరిగిన సమావేశం లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగే శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనశ్రీ సింహా యాదవ్ గారు , రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్ గారు, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అవిశెట్టి లక్ష్మి యాదవ్ గారు ,నల్గొండ జిల్లా అధ్యక్షులు నేతాళ్ల ఆంజనేయులు యాదవ్ గారు , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గంగన బోయిన రవి యాదవ్ గారు , కడారి యాదయ్య యాదవ్ గారు , కడారి అన్నపూర్ణ యాదవ్ గారు , బత్తుల శ్రీనివాస్ యాదవ్ గారు , కేశబోయిన వీరేందర్ యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన హామీలను పడకేసిన రేవంత్ సర్కార్

## రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు. ఉపాధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

రేవంత్ సర్కార్ తమది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప వారిని ఆదుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, ఉపాధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి ఆరోపించారు.శనివారం కరీంనగర్ లో ఓ హోటల్ లో రైతు ప్రజాసంఘాల రాష్ట్ర ఉమ్మడి జిల్లా నాయకుల తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పోలాడి రామారావు, పెండ్యాల రాంరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన చాలా హామీలను బడ్జెట్ లో కనీసం ప్రస్తావించలేదని ముఖ్యంగా కౌలు రైతులకు ఇచ్చిన హామీలను శుక్రవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఊసే లేదని, రెండు లక్షల పూర్తి స్థాయి రుణమాఫీకి నిధులకేటాయింపు ప్రస్తావనే చేయలేదని, అన్నిరకాల వరిదాన్యానికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలో కేవలం సన్న రకాలకు మాత్రమే బోనస్ అని మిగతా దొడ్డు రకం ధాన్యాన్ని విస్మరించి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వ్యవసాయ రంగానికి తగిన రీతిలో నిధులు కేటాయించలేదని గత 3 సార్ల బడ్జెట్ లో రైతు భరోసా కింద కేటాయించిన నిధులు పక్కదారి పట్టించి 3 సార్లు ఎగ్గొట్టరని ఘాటుగా విమర్శించారు.గతేడాది నామ మాత్రంగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం దానికి బడ్జెటీ లో నిధుల కేటాయించక రేవంత్ సర్కార్ దారుణంగా వంచనకు గురి చేసిందని నేటికీ పాలక మండలి ఏర్పాటు చేయలేదని రామారావు, రాంరెడ్డి లు ఆరోపించారు. మిగతా ఓసి కార్పొరేషన్ల కు కూడా నిధుల ప్రస్తావనే లేదన్నారు. ఇందుకు నిరసనగా అసెంబ్లీ సమావేశాల ముగిసే లోపు ఓసి జేఏసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన తెలుపుతామని పోలాడి రామారావు పెండ్యాల రాంరెడ్డి తెలిపారు.గతంలో ఇచ్చిన హామీల మేరకు రైతులు పండించిన పంటలకు క్వింటాల్ కు 3 వేల రూపాయలు చొప్పున చెల్లింపులు చేయాలనీ సన్న దొడ్డు వడ్లకు ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ పంటల కొనుగోళ్ల సమయం లోనే చెల్లించాలని డిమాండ్ చేశారు కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , రైతు భరోసా నిడుదలను పంటల సాగు సమయంలోనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండులక్షల రుణ మాఫీ పూర్తి గా అమలు చేయాలని, రైతు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని,50 ఏళ్లు నిండిన రైతులందరికి నెలకు ఆరు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఏప్రిల్ 28న ఓసి ఐకాస,





రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ లో లక్ష మందితో ఓసి జేఏసీ ఉపాధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జన సమర భేరి సభ నిర్వహించనున్నట్లు పోలాడిరామారావు ప్రకటించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఓసి జేఏసీ అధ్యక్షుడు జూన్నూతుల రాజిరెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఏనుగు చొక్కా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దడిగల వెంకటేశ్వర్ రావు, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ అయిత నాగరాజు, నాయకులు పీచర మనోహర్ రావు, వెన్నమనేని విక్రమ సింహా రావు, రాచమడుగు నరసింహా రావు, మనోహర్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన

## - వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాం బాబు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**

వైరా మున్సిపాలిటీ లోని ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులకు వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు.. శనివారం రంజాన్ పండగ సందర్భంగా వైరా మున్సిపాలిటీలో పలు వార్డులలో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు వారి ఇళ్లకు వెళ్లి రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) సందర్భంగా ముస్లిం సోదరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్స్ హెల్త్ విభాగం చైర్మెన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ , 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఈ సందర్భంగా వారు ప్రత్యేక సందేశం విడుదల చేశారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఉపవాస, ధ్యాన, దానధర్మ కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సహోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఆయన కొనియాడారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, సామరస్యం నింపాలని ఆయన ముస్లిం సమాజానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 20వ వార్డు షేక్ రహీమ్ పందు, 14 వ వార్డు మొహ్మద్ గౌస్, 04 వ వార్డు షేక్ ఖమ్మం మీరా, 04 వ వార్డు షేక్ బీబా, 13 వ వార్డు షేక్ బాబు జానీ, 13 వ వార్డు షేక్ అఫ్జల్, కౌసర్, 13 వ వార్డు సయ్యద్ అన్వర్, 12 వ వార్డు షేక్ సొందు సాహెబ్ ఇళ్లకు వెళ్లి రంజాన్ పండుగ సందర్భంగా వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , శ్యాంబాబు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు... ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, రత్నాకర్,పల్లపు కొండలు, వీరంశెట్టి సీతారాములు, పమ్మి తిరుమల రావు, తెళ్ళూరి వీరయ్య, పృధ్వి, కాజా,గూగులోత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు...



# మైనారిటీలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఎల్లని ప్రభాకర్ గౌడ్ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి

**శంషాబాద్. మార్చ్ 21. నేషనలిస్ట్ వాయిస్ ,**

రంజాన్ ఈద్ సందర్భంగా సుల్తాన్ పల్లి గ్రామంలో ఉన్న మైనారిటీలకు గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్. మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి. ఉప సర్పంచ్ దండు శివ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు , నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి శనివారం సామూహిక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు వారు ఈద్ ముబారక్ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు గంగా జమున లాగా కలిసిమెలిసి జీవిస్తున్నారని ఈ పరంపరను ఇదేవిధంగా కొనసాగించాలని సూచించారు. వారికి ఈద్ ముబారక్ తెలిపిన వారిలో వార్డ్ సభ్యులు ఎల్గని రాజు గౌడ్ , మనీషా జనార్ధన్ , స్వప్న సిద్దయ్య ,నాయకులు , మైలారం రాజు, చింటూ , క్యామ సాయి , మైలారం సిద్దు, నీరటి సిద్దు , మైలారం సిద్దు, నీరటీ సుధాకర్, తేరుపల్లి యాదయ్య, ఇటికపల్లి రవి ,తదిరులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**మాడుగుల పల్లి మార్చి 21 నేషనలిస్ట్ వాయిస్**

మాడుగులపల్లి మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ అధ్యక్షతన కుక్కడం గ్రామంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నల్గొండ జిల్లా యూత్, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు నూకపంగా నాగయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునగాల రామచంద్రారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి 3వ వార్డు మెంబర్ బొంగరాల నరేష్ విశాఖ ఇండస్ట్రీస్ ఐ ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ అలుగుబెల్లి కృష్ణారెడ్డి నసీర్ జానీ తదితరులు పాల్గొన్నారు.



# పేదలను,వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21**

పేదలపైన,వ్యవసాయ కూలీల పైన అనేక భారాలను మోపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించినారు.శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని గ్రామీణ ప్రాంత పేదలకు,వ్యవసాయ కూలీలకు కీలకంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి పేరు మార్చి, బడ్జెట్లో నిధులు కోత విధించి అనేక భారాలు మోపారని విమర్శించారు. అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలను, కూలీలను విస్మరించిందని తెలిపారు.ప్రతి పౌరుడికి సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొటేషన్ చెప్పి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అందుకు భిన్నంగా బడ్జెట్ ను ప్రతిపాదించారని విమర్శించారు.ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు.విద్యా,వైద్యం, ఉపాధి లాంటి కీలకమైన రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున కూత పెట్టారని విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ఇండ్లకు,కొత్త ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ బడ్జెట్లో చూపలేదని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకుంటామని హామీలు చెప్పిన ఈ ప్రభుత్వం కేవలము రూ. 6 కోట్లు కేటాయిస్తే భూమిలేని కుటుంబాలకు రూ.12 వేలు చొప్పున ఎన్నడూ ఇయ్య గలరని




ప్రశ్నించారు.కౌలు రైతులను విస్మరించారని,భూ నిర్వాసితులను ఆదుకోవడం, పునరావాసం కల్పించడం, భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా ప్యాకేజ్ గురించి కనీసం ఈ బడ్జెట్లో ప్రస్తావించలేదని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాలను రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలు,పేదలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమించాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య,గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి,సల్లూరి కుమార్,కూకుట్ల చొక్కాకుమారి,కమిటి సభ్యులు అందెల జ్యోతి, దొడ్డి బిక్షపతి,కొండపురం యాదగిరి,మెతుకు అంజయ్య,బొల్లెపల్లి కిషన్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా యువత అగ్నివీర్ నియామకాలను సద్వినియోగం చేసుకోవాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**



భారత సైన్యంలో 2027 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో 'అగ్నివీర్' పోస్టుల భర్తీకి ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమైనట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లాలోని అర్హులైన అవివాహిత యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అభ్యర్థులు కేవలం ఆన్లైన్ ద్వారా www. joinind ianarmy.nic.in వెబ్సైట్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తులకు ఏప్రిల్ 01, 2026 వరకు గడువు ఉందన్నారు. అన్ని అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితిని 21 ఏళ్ల నుండి 22 ఏళ్లకు పెంచడం జరిగిందన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్మెన్ (10వ తరగతి & 8వ తరగతి పాస్) కేటగిరి లకు నియామకాలు జరుగుతాయని చెప్పారు. ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జజుజు) అడ్మిట్ కార్డుల కోసం జూన్ 01 నుండి జూన్ 15, 2026 వరకు నిర్దేశించిన వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పరీక్ష తెలుగుతో సహా 13 భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఐటిఐ (××), డిప్లొమా మరియు ఎన్సిసి (చీజజ) అర్హత కలిగిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ నియామక ప్రక్రియ పూర్తిగా అత్యంత పారదర్శకంగా నిర్వహించ బడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామనే మోసగాళ్లను, దళారులను నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని, కేవలం ప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సందేహాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ నంబర్ 040-27740059 ను సంప్రదించవచ్చు.

# దొంగలు బాబోయ్ దొంగలు, మళ్ళీ అలవాటు పడ్డ దొంగలు

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 21, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద మోరీల సమీపంలో గల రైతన్నల కు సంబంధించిన మోటర్ లు, స్టార్టర్ లు పలు మార్లు దొంగతనం జరిగిన విషయం తెలిసిందే. ఇదే తరుణంలో క్లసర్ మిల్లు లో జనరేటర్ దొంగతనం చేస్తున్న క్రమంలో రైతులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన నాటి నుండి నేటి వరకు రైతులు ప్రశాంతంగా ఉన్నారు అనుకునే లోపు.... గత రాత్రి పెద్ద మోరీల సమీపంలో దొంగలు మళ్ళీ హాల్ చల్ చేశారు, రైతులకు చెందిన మూడు విద్యుత్ మోటర్లు కనెక్షన్లు తప్పించి, ఒక మోటార్ ను ఎత్తుకెళ్లి మరో రెండు మోటర్లు ప్రధాన రోడ్డు సమీపంలో వదిలి పారిపోయారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.



# భూపతి మల్లేష్ జూనియర్ అసిస్టెంట్ నూతన గృహప్రవేశా కార్యక్రమం హాజరైన

## భువనగిరి డిఈ వెంకటేశ్వర్లు ఉద్యోగ సంఘం నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న భూపతి మల్లేష్ జూనియర్ అసిస్టెంట్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన భువనగిరి డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు ఏంఆర్ రవీందర్ బోట్ల రాజశ్వర్ జెఏఓ మల్లేశం బాలెంల దుర్గయ్య. బోట్ల నరేష్ బిసి సంఘం నాయకులు ధరణికోట నరేష్, కొమ్మటి రాజు, శ్రీకర్,ప్రభాకర్ రెడ్డి అనిల్



# బుధవారం నాడు స్వామి వారి హుండీ ల లెక్కింపు

**గంపలగూడెం ,నేషనలిస్ట్ వాయిస్**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన, ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వేణుగోపాల స్వామివారికి కానుకగా భక్తులు హుండీలలో వేసిన కానుకలను25-3-2026 బుధవారం నాడు లెక్కింపు జరుగుతుందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుతుందని తెలిపారు.



# తీగలసాగర్ చెరువులో లక్షలాది రూపాయల చేపల మృతి మురికినీటి విషం

**పటాన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని తీగల సాగర్ చెరువులో విషాదం నెలకొంది.చెరువులోని చేపలు ఆకస్మికంగా మరణించడంతో మత్స్యకారులకు భారీ నష్టం వాటిల్లింది.సుమారు 5 లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగి ఉంటుందని చెరువు నిర్వాహకులు పెద్దబోయిన ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు పరిసరాల్లో ఉన్న భ్రమరాంబిక కాలనీ, వి ఎస్ ఆర్ హోమ్స్,ఎల్లంకి కాలేజీ మరియు నుండి వస్తున్న మురికినీరు (డ్రైనేజీ) నేరుగా చెరువులోకి చేరడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని బాధితుడు ఆరోపిస్తున్నారు. పెద్దబోయిన ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం:గతంలో బిజెపి నాయకులు ఎడ్ల రమేష్ ఈ చెరువును ఆనుకుని ప్రభుత్వ భూమిలో ఒక వెంచర్ను ఏర్పాటు చేశారు.ఆ వెంచర్ మరియు చుట్టుపక్కల కాలనీలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో, ఆ మురికినీటిని చెరువులోకి మళ్లించారు.ఈ కలుషిత నీటి ప్రభావంతోనే చెరువులోని చేపలు ఊపిరాడక మృత్యువాత పడ్డాయి.లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాదుకున్న చేపలు కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో ప్రసాద్ కన్నీరు మున్నీరయ్యారు. సంబంధిత కాలనీ నిర్వాహకులు మరియు బాధ్యులు తనకు జరిగిన 5 లక్షల నష్టాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి, చెరువులోకి డ్రైనేజీ నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.







# ప్రజలు మెచ్చే విధంగా మా పాలన ఉంటుంది

## ముస్సిపాలిటీలోని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలి

## నర్సరీ,డంప్ యార్డు, పార్కులను సందర్శించిన

## మునిసిపల్ చైర్మన్: డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 21**

నల్గొండ జిల్లా చండూరు ముస్సిపాలిటీలోని ప్రధాన రహదారి ఇటీవల పూర్తయినది. రహదారి కి ఇరువైపుల షాప్ ల వెంట మెట్లను,ర్యాంపులను నిర్మించుకోకుండా మట్టిని పోసుకొన్నారు.ఇట్టి మట్టిని తొలగించి మెట్లను, రాంపులను ఒక ఫీట్ లోపు వచ్చే విధంగా కట్టుకోవాలని ముస్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్ లు ప్రతి షాప్ తిరిగి షాపు యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు ముస్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతూ, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రజల వద్దకే వెళ్లి, పరిసరాలను ఎవరికివారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. షాప్ ల వద్ద అందరూ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేసుకోవాలని,చెత్తను డస్ట్ బిన్నులలో మాత్రమే వేసి ముస్సిపాలిటీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వేయవలెనని కోరారు.ప్రతి షాప్ ముందు యజమానులు ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముస్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.అదేవిధంగా నంది హోమ్స్ లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.వర్షాకాలంలో ముస్సిపాలిటీ ప్రజలకు మొక్కల్ని ఇచ్చి,పెంచే విధంగా కృషి చేస్తామన్నారు.డంప్ యార్డును,అంబేద్కర్ పార్క్,నేతాజీ పార్కులను సందర్శించి,మునుగోడు రోడ్ లో ఉన్న నేతాజీ పార్క్ ను ముస్సిపాలిటీ ప్రజలు వాకింగ్ చేయడానికి ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు,కటకం రమేష్,కల్లెట్ల మారయ్య, ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేశం,సరికొండ వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# గంగా జమూన తెహాజీబ్ కు తెలంగాణ ప్రతీక

## మాజీ కోఆప్షన్ మెంబెర్ మొహమ్మద్ బషీర్ ఖురైషి

## రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అమీన్పూర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ బషీర్ ఖురైషి అన్నారు.

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్:**

రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం కృష్ణారెడ్డి పెట్ ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో బషీర్ ఖురైషి పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రార్థనలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది తరలివచ్చి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బషీర్ అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.రంజాన్ పండుగ లౌకికవాదానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' బషీర్ ఖురేషి చెప్పారు.గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీక అని,ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. లిముస్లింలకు ఐలాపూర్ మాణిక్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు... రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉపవాస దీక్ష ఆచరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నమాజ్ ఆచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని అన్నారు.మసీదులు,ఈద్గాల అభివృద్ధికి,మరమ్మతులకు కెసిఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు దుస్తుల పంపిణీలతోపాటు ఇఫ్తార్ విందులు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.వారితోపాటు మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ ఫహీం,, ఖమర్ అంజద్, మోయిన్, షేక్ సలీం, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 21**

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) ముస్లింల పవిత్రమైన మాసం, ఇది ఉపవాసాలు,ప్రార్థనలు, దానధర్మాలకు ప్రతీక. నెలవంక దర్శనంతో ప్రారంభమై,30 రోజుల కఠిన ఉపవాస దీక్షల (రోజా) తర్వాత,నెల చివరలో ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు. ఈ సమయంలో ఖురాన్ పఠనం, ఇఫ్తార్ (ఉపవాస విరమణ), తరావీహ్ ప్రార్థనలు, ఫిత్రా దానం ముఖ్యమైనవి చెప్పవచ్చు.

**ఈద్-ఉల్-ఫితర్:**

నెలవంక కనిపించిన తర్వాత, మరుసటి రోజు ఉదయం ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేసి,కొత్త బట్టలు ధరించి, కుటుంబ సభ్యులతో కలిసి 'ఈద్ ముబారక్' చెప్పుకుంటూ పండుగను జరుపుకుంటారు.

**ప్రత్యేక ప్రార్థనలు:**

నల్గొండ జిల్లాలో మసీదుల్లో ఉదయం నుండే ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సోదర భావంతో ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ లోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం అని ఈ మాసంలో ఆవిర్భవించిందని అన్నారు. ఈ రంజాన్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ,మత సామరస్యానికి ప్రతీక అని,క్రమశిక్షణ,దాతృత్వం, ధర్మనిబద్ధత,ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు,కోడి వెంకన్న, కౌన్సిలర్లు కటకం రమేశ్,వాసు,మల్లేష్,కమ్రుద్దీన్,కరెంటు షరీఫ్, యం.డి.నిరంజన్ అలీ



(లైన్ఇన్ స్పెక్టర్),జావిద్, మహమ్మద్ అలీ జిన్నా, లతీఫ్ పాష,షజ్జు పాష, ఎజాస్,ఖలీల్,రహీం బాబా,హైమద్,సాదక్,జన్ను , వహీద్,చాంద్ పాష,యూనస్, ముబిన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, వారికి ప్రభుత్వం అండగా ఉండి నష్ట పరిహారం చెల్లించి ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ డా" జి లక్ష్మీ శా అకాల వర్షానికి, గాలులకు పంట నష్టపోయిన రైతులను ఉద్దేశించి అన్నారు. శనివారం నాడు మండలంలోని తునికిపాడు, మేడూరు గ్రామాలను కలెక్టర్ లక్ష్మీ శా సందర్శించారు. పంటలు పాడైపోయిన పొలాలను పరిశీలించారు. తునికిపాడు గ్రామంలో 116 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినదని వ్యవసాయ అధికారులు కలెక్టర్ కు నివేదించారు. అలాగే మేడూరు గ్రామంలో సేంద్రియ సాగు పైరులను పరిశీలించారు. అలాగే కట్టలేరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల్ దత్, జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షులు చెరు కూ రి రాజేశ్వరరావు, మండల తహసిల్దార్ వి రాజకుమారి, మండల వ్యవసాయ అధికారి వి హరీష్ కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి పి బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

## నిర్వహించిన మల్టీ జోన్ - I ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 21**

జిల్లాకు విచ్చేసిన మల్టీ జోన్ - × ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారికి జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,సర్కిల్ వారీగా శాంతి భద్రతల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భద్రతాభావం కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది చట్టాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, నమోదు అయిన కేసులలో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లలో 5ం లో బాగంగా రికార్డుల నిర్వహణను సక్రమంగా ఉంచాలని,జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్ పై దృష్టి సారించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై,గంజాయి వంటి మాదకద్రవ్యాలపై నిఘాను కఠినతరం చేయాలని ఆదేశించారు ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరే లక్ష్యంతో చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, వెంకటేష్,వెంకటేశ్వర్లు,రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,సురేష్,పాల్గొన్నారు.



# రాఘవేంద్ర కాలనీ అభివృద్ధికి సహకరించండి

## కాలనీ అధ్యక్షుడు అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన నూతన కమిటీ సభ్యులు

**శంషాబాద్. మార్చ్ 21. నేషనలిస్ట్ వాయిస్**



రాల్లగూడ రాఘవేంద్ర కాలనీ సమస్యలను పరిష్కరించి కాలనీని అభివృద్ధి పథంలో నడపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిళ్ల అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి సమస్యలను వివరించారు . ఇటీవల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మామిళ్ల అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసగృహానికి వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించారు . కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం మంచినీటి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసినందున టాక్సు అధికంగా చెల్లించడం జరుగుతుందని దానికి అనుగుణంగా తమ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ప్రకాష్ గౌడ్ ను కోరారు. రాఘవేంద్ర కాలనీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు మామిళ్ల అర్జున్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీకాంత్. కాలనీ సభ్యులు మాదిరెడ్డి శివారెడ్డి. వేణు ముదిరాజ్. కృష్ణ ముదిరాజ్. భీష్మ చారి. మల్లేష్. లక్ష్మయ్య. జంగయ్య. గణేష్. రాపోల్ వెంకటేష్. శేఖర్ రెడ్డి. కిరణ్. సాయి. బ్రహ్మచారి. బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పండుగ

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 21**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పండుగ నెల రోజులఉపవాసాలదీక్ష అనంతరం రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించారు, ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి ఈద్గా వద్ద రంజాన్ పండుగ పర్వదినానప్రత్యేక ప్రార్థన చేశారు, అనంతరం అలయ్ బలయ్ తీసుకోని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# రంజాన్ పర్వదినం సందర్బంగా పలువురికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 21**

ముస్లింలకు అతి పవిత్రమైన పర్వదినంగా జరుపుకునే పండగ రంజాన్..30రోజులు పాటు కఠోర దీక్షతో ఉపవాసాలు ఆచరించి జరుపుకునే పండగ రంజాన్. శనివారం రంజాన్ పండగ సందర్బంగా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్,మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్,నాయకులు నజీముద్దీన్,ప్రచార కార్యదర్శి షకీనా,యూత్ నాయకులు తౌసిఫ్,నాయకులుఖయ్యూమ్,అహ్మద్ అలీ,అమన్,తదితరుల ఇళ్లకు వెళ్ళి కలిసి బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,శీలంశెట్టి వీరభద్రం, నగర యూత్ అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్,యూత్ నాయకులు మాటేటి కిరణ్,మోరంపూడి సాయి తదితరులు పాల్గొన్నారు.





# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం**

**మార్చి 21**



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించి, ఆత్మశుద్ధి, సేవాభావాన్ని పెంపొందించుకున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈద్-ఉల్-ఫితర్ పండుగ మీ జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని, ఆ అల్లా కృప ఎల్లవేళలా మీ పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే తెలిపాడు.

# నేడు జరగబోయే డీసీసీ ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న టీపీసీసి ఛీఫ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పాత వివేర హోటల్లో నేడు జరగబోయే డీసీసీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అలాగే జిల్లా సర్పంచుల ఫోరం కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరు కానున్నారని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్.బీర్ల అయిలయ్య తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు. పాల్గొంటారన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన పాతపల్లి టిఆర్ఎస్ .పార్టీ వార్డు సభ్యులు

## కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినఎమ్మెల్యేమేఘారెడ్డి

**బినేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామానికి చెందిన 2వ వార్డు సభ్యురాలు కవిత, 4వ వార్డ్ సభ్యురాలు ఉషనమ్మ శనివారం మాజీ సర్పంచ్ పి రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో టిఆర్ఎస్. పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి లోనీ నంది హిల్స్ లో గల తన నివాస కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు పాలనకు ఆకర్షితులమై నేడు టిఆర్ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు పేరుతో పాటు మరో 25 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తుందని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన నిరుపేదలకు అందుతున్నాయన్నారు కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించవచ్చునని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతంకి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విలేజ్ ముత్త రాములు పాతపల్లి రవీందర్, వెంకటయ్య శ్రీరాములు చిరంజీవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది!!

**మా కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు!!**

**ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు శనివారం వనపర్తి పట్టణం 15వ వార్డు కు చెందిన దీపిక ఉపేందర్ మరియు వనపర్తి పట్టణం 21వ వార్డు మేఘ్యా తాండకు చెందిన దన్ సింగ్, చిట్టెమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆయా కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు సౌమ్య రాఘవేంద్ర, ధనలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కిరణ్ రెడ్డి పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నామలపాడులో ఘనంగా రంజాన్ వేడుకలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 21.**

బయ్యారం మండలం నామాలపాడు పంచాయతీలో మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో నామాలపాడు సర్పంచ్ వర్స దీప ప్రకాష్ దొర,కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఉదయం ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియజేశారు.అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని,పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్స ప్రకాష్,మదర్ సాబ్,బడే సాబ్,ఇస్మాయిల్,ఖలీమ్ పాషా,అఫ్సర్,యూసుఫ్,ఖాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.





# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండ సర్పంచ్,ఉపసర్పంచ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 21.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీలో నేతాజీ నగర్ లో శనివారం జరిగిన రంజాన్ వేడుకల్లో సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి రంజాన్ వేడుక ప్రతీక అని,ముస్లిం సోదరులు పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని వారు ఆకాంక్షించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ జయంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టం సావిత్రి,మక్కల దుర్గారావు,తునికిపాటి నాగేందర్, యెలుగోటి సునీల్,గుర్రం సాయి,కాసం లోకేష్,పంజలా వెంకటేష్,శేరెడ్డి సాయి, ముస్లిం పెద్దలు,యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ బడ్జెట్ ఓ అంకెల గారడీ

**ఆరు గ్యారంటీలు కాదు, ఆరు మోసాలు**

**మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు**

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21.**

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితమైందని, ఇది పూర్తిగా అంకెల గారడీతో కూడుకున్నదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆరు మోసాలుగా, 420 హామీలు 420 అబద్ధాలుగా మిగిలిపోయాయని ఆయన దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఖర్చుకు, బడ్జెట్ కేటాయింపులకు ఎక్కడా పొంతన లేదని, రెండు గంటల పాటు చదివిన బడ్జెట్ ప్రసంగంలో సామాన్యుడికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది.. ఇలా సకల వర్గాలను ఈ బడ్జెట్ మోసం చేసిందని ఆయన ఆరోపించారు.

**సంక్షేమానికి కోత.. అప్పుల ఊబిలోకి రాష్ట్రం**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని బీజేపీ నాయకులు విశ్లేషించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర అప్పులు రూ. 8,05,840 కోట్లుగా ఉండగా, అది రాబోయే ఏడాదికి రూ. 9 లక్షల కోట్లకు చేరుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మూలధన వ్యయం కేవలం 20 శాతానికే పరిమితం కావడంతో రాష్ట్రంలో ఆస్తుల కల్పన జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు రూ. 50 వేల కోట్లు కేటాయించినట్లు చెబుతున్న ప్రభుత్వం, మరోవైపు రూ. 58,713 కోట్ల రెవెన్యూ లోటును చూపిస్తోందని, దీనిని బట్టి సంక్షేమ పథకాలు అటకెక్కినట్లేనని స్పష్టం చేశారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తే, కేవలం 8 శాతానికే పరిమితం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యకు 14 నుంచి 18 శాతం వరకు నిధులు కేటాయిస్తున్నారని గుర్తుచేశారు. దళిత, గిరిజన సంక్షేమానికి ఈ బడ్జెట్లో భారీ కోత పడిందని విమర్శించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సంక్షేమానికి రూ. 40,234 కోట్లు కేటాయించగా, ఈసారి దాన్ని రూ. 11,784 కోట్లకు (75 శాతం కోత) తగ్గించారని, అలాగే ఎస్టీ సంక్షేమానికి గతంలో రూ. 17,169 కోట్లు ఇస్తే, ఇప్పుడు కేవలం రూ. 7,937 కోట్లకు (50 శాతం పైగా కోత) పరిమితం చేశారని, ఇది అణగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**కేంద్ర నిధులతో గొప్పలు.. హిందూ ధర్మంపై వివక్ష**

రాష్ట్ర అభివృద్ధికి నిధులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ పథకాలను కాపీ కొడుతూ తామేదో ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోందని నెల్లూరి కోటేశ్వరరావు ఆరోపించారు. కేంద్రం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతుంటే, కాంగ్రెస్ సర్కార్ మాత్రం 'తెలంగాణ ఉదయిస్తోంది' అంటూ ప్రగల్భాలు పలుకుతోందన్నారు. గోదావరి పుష్కరాలను కుంభమేళా స్థాయిలో



నిర్వహిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా బడ్జెట్లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తుంటే, హిందూ ధర్మంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న వివక్ష స్పష్టమవుతోందని వారు ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు.

**ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం**

ఈ వార్షిక పద్దులో ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు తగిన ప్రాధాన్యం దక్కలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు, మున్నేరు మరమ్మతులు, తీగల వంతెన వంటి కీలక ప్రాజెక్టులకు బడ్జెట్లో ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోందన్నారు. జిల్లాలో లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇటీవల వెలుగుమట్ల ప్రాంతంలో భూ బాధితుల ఇళ్ల కూల్చివేత ఘటన అత్యంత దారుణమని, బాధితులందరికీ సరైన పునరావాసం కల్పించకుండా పక్షపాతంగా వ్యవహరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.


**హామీలు నెరవేర్చే వరకు రాజీలేని పోరాటం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరు పూర్తిగా విఫలమైందని బీజేపీ నేతలు ఆక్షేపించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులతో 'తన వద్ద ఒక్క రూపాయి కూడా లేదు' అని స్వయంగా ముఖ్యమంత్రి అనడం ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు. పరిపాలన చేతకాకపోతే తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని, ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రవి గౌడ్ , శాసనాల సాయిరాం, మణికంఠ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్ మార్చి-21 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఈ ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకుని సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు త్రాగునీరు ఎలాంటి లోటు లేకుండా చేయాలని ఎనిమిదో వార్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్కన వాటర్ ట్యాంకు పైకి వెళ్లే పైప్ ద్వారా లీకేజ్ ఉన్నందున కౌన్సిలర్ చింతల రాజు తో కలిసి ట్యాంక్ పైకి ఎక్కి మున్సిపల్ వాటర్ సప్లై వారిని అలాగే మున్సిపల్ కమిషనర్ కు త్వరగా రిపేరు చేయాలని ఆదేశించిన






మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, అలాగే దుబ్బులపల్లి లోని బావిని కూడా సందర్శించి బ్లీచింగ్ పౌడర్ వేయాలని బావిలో ఏ జంతువులు గాని మరి ఏ ఇతర వస్తువులు ఏమి పడకుండా దాని చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చింతల రాజు తో పాటు వాటర్ సప్లై సిబ్బంది ఉన్నారు..

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్

**హుజరాబాద్ మార్చి 21 నేషనలిస్ట్ వాయిస్**

హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుజరాబాద్ మండలంలోని రాజపల్లి గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి (రిటైర్డ్ డివిజనల్ ఇంజనీర్), ఉపసర్పంచ్ శనిగరపు ఐలయ్య (రిటైర్డ్ హెచ్ఎం) చేతుల మీదుగా ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) సమక్షంలో కూలీలకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ కూలీల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, ఎండల దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు అందించడం చాలా అభినందనీయమని కొనియాడారు. పేద కూలీలకు ఇటువంటి సేవలు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సమ్మయ్య, వీర్ల ప్రవీణ్, వీర్ల రాజు, వీర్ల కొమరయ్య మరియు రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతు మహోత్సవ కార్యక్రమానికి బయ్యారం రైతుల పయనం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 21.**

సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం నర్మెట్ట గ్రామంలో "రైతు మహోత్సవం" పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంతో పాటు రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి విడుదల చేయనున్నారని మండల వ్యవసాయ అధికారి కే. రాజు తెలిపారు.ఈ మహోత్సవానికి మహబూబాబాద్ జిల్లా నుండి రైతులు హాజరవుతారన్నారు.రైతుల రవాణా సౌకర్యార్థం మరిపెడ, మహబూబాబాద్ డివిజన్ల నుండి బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బయ్యారం మండలం నుంచి 20 మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరగనుందని వారు తెలిపారు.

# ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్ మార్చి21 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు ఆసుపత్రిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సాయంత్రం ప్రారంభించారు.డాక్టర్ శివాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షిత హాస్పిటల్ ను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండటం చాలా అవసరమని అన్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యజమాని గుండ జగదీశ్వర్ (మనీష్), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, సర్పంచులు కుశ లక్ష్మణ్, బిళ్ళకురి తిరుపతి,వేముల ప్రవీణ్,ఉప సర్పంచ్ ప్రతాప్ రావు, ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ శ్రీకాంత్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఉదయ్ గౌడ్, సందీప్ రెడ్డి, సంతోష్,అజయ్,గోపతి నరేష్,పెద్దూరి భారత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఆసుపత్రి యజమాన్యం పాల్గొన్నారు.







# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

**రెండో రోజున సాయంత్రం స్వామివారిని చంద్రప్రభ వాహనం మీద ఊరేగించారు**

**సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది**

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21**

యాదాద్రి భువనగిరి జిల్లా, శనివారం తెల్లవారుజామున 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం రెండో రోజు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ సందర్భంగా ప్రాతఃకాలంలో యాగశాలలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీమద్రామాయణ పారాయణం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం లోకక్షేమార్థం, భక్తుల సకలాభీష్ట సిద్ధి కోసం విశేష హోమ కార్యక్రమాలు ఆచారసంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.సాయంత్ర వేళలో స్వామివారిని అద్భుతంగా అలంకరించిన చంద్రప్రభ వాహనంపై ఆలయ ప్రాంగణంలో భక్తజనుల హర్షధ్వానాల మధ్య ఘనంగా ఊరేగింపుగా నిర్వహించారు. ఈ దివ్య వాహన సేవను దర్శించేందుకు అనేక మంది భక్తులు తరలివచ్చి, స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.ఈ మహోత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొని తమ భక్తిని చాటుకుంటూ, ఆధ్యాత్మిక ఆనందాన్ని





అనుభవించారు.

# వనాలతోనే మానవాళి సంక్షేమం

## - డిఆర్ఓలు రమేష్,రవి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 21.**

ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం అటవీ శాఖ ఆఫీస్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓలు మాట్లాడుతూ అడవుల రక్షణ,విస్తరణ,మొక్కలు నాటడం,చెట్ల పెంపకం,వన్యప్రాణుల సంరక్షణ, జీవివైవిధ్యాన్ని కాపాడటం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని పేర్కొన్నారు.పోడు వ్యవసాయం, గృహ వినియోగం వంటి కారణాలతో అడవులు అంతరించి పోతున్నాయని,ఇది ఇలాగే కొనసాగితే జీవుల మనుగడకే ప్రమాదం అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ సమతుల్యత సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీల ఏర్పాటు, పల్లె, ప్రకృతి వనాల ద్వారా పచ్చదనం పెంచడం, వన్యప్రాణుల అభయారణ్యాల్లో ఎకోసిస్టాన్ని పెంపొందించడం ద్వారా అడవులు జీవ వైవిధ్యాన్ని కాపాడటం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అడవుల పరిరక్షణలో అటవీ అధికారులు,సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ సంభశివరావు,బిట్ ఆఫీసర్స్ శంకర్, రాంబాబు, వెంకటేష్,రాందాస్ బేస్ క్యాంప్ సిబ్బంది,ఇతర రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# రైతుల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి జూపల్లి!!

**కల్వరాల రైతుల కోరిక మేరకు జమ్ము తొలగింపు కొరకు చర్యలు!!**

**జమ్మూ ను తొలగించాలని మంత్రి జూపల్లి ని కోరిన జిల్లా పర్యాటక శాఖ అధికారుల కల్వరాల నరసింహ**

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి**

కేతేపల్లి - కల్వరాల గ్రామాల మధ్యన ఉన్న కేఎల్ ఐ.కాలువలో విపరీతమైనబి జమ్ము ఉండటం వలన కల్వరాల గ్రామ రైతులకు సకాలంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. కే ఎల్ ఐ కాలువలో జమ్మూ తొలగించాలని గ్రామ రైతులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ని కోరడంతో వారు మంత్రి జూపల్లి కృష్ణారావు తో గ్రామ రైతులు పడుతున్న ఇబ్బంద్దుల గురించి మాట్లాడి జమ్మును తొలగించాలని కోరగా మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు అండగా తక్షణమే స్పందించి జమ్ము తొలగించుట కొరకై జిల్లా కలెక్టరు తో మాట్లాడి మిషను ను ఏర్పాటు చేయడం జరిగింది. నేడు కల్వరాల గ్రామానికి సాగునీరు అందించే కే ఎల్ ఐ కాలువలో మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు జమ్మూ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కల్వరాల గ్రామ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మిషన్ ను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచినా మంత్రి జూపల్లి కృష్ణారావు రావు కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గ్రామ రైతులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మధుగని నరసింహ రంగాపురం తిరుపతయ్య చింతల దయాకర్ , పోచమోని ఆంజనేయులు సత్తూరు భాస్కర్ గౌడ్ , పోచమోని మల్లేష్ , తంగేడి స్వాములు , బత్తుల హుస్సేన్ తంగేడి నాగేంద్రం చెనమోని బోజ్జన్న తదితరులు మంత్రి జూపల్లి కృష్ణారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతి నిధి**

అందులో భాగంగా నిన్న రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గరికి వెళ్లి ముస్లిం సోదరులకు అఖిలపక్ష ఐక్యవేదిక తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వనపర్తి పట్టణంలో ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు తమ ప్రార్థనలు ముగించుకున్న వెంబడే... వారిని కలిసి పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మా అఖిలపక్ష సభ్యుడైన టీ.జే.ఎస్ ప్రధాన కార్యదర్శి షఫీ కి, అధ్యక్షుడు ఖాదర్ భాషకు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అలీమ్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అక్తర్ కి మైరూమా (శాలువా) తో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారితోపాటు మిగతా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి రంజాన్ లాగే సంతోషంగా పండుగలు జరుపుకొని మత సామరస్యానికి వనపర్తి మొదటి స్థానంలో ఉంచాలని, దానికై అఖిలపక్ష ఐక్యవేదిక ముందు ఉంటుందని చెప్తూ, వచ్చే శ్రీరామనవని, గుడ్ ఫ్రైడే లు కూడా ఇలాగే జరుపుకోవాలని ఐక్యవేదిక తరపున ఆశిస్తున్నాము... అక్కడినుండి పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్ దగ్గర షరీఫ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్, బీఎస్పీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబుస్ , కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, ఐక్యవేదిక నాయకుడు రామస్వామి, లోక్సత్తా రాష్ట్ర కమిటీ సభ్యులు సూగురు రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న మున్సిపల్ కమిషనర్

**- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆరోపణ**

**ఇబ్రహీంపట్నం, 21 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ప్రభుత్వ ఆదాయాన్ని లూటీ చేస్తున్న మున్సిపల్ అధికారులు అని ముత్యాల మహేందర్ ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జి ప్లస్ 2 పర్మిషన్ ఉండగా జి ప్లస్ 5, 6 కట్టడాలు ఎలా జరుగుతున్నాయని. పర్మిషన్ లేని కట్టడాలను వెంటనే నిర్మూలించాలని వాటి ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని లూటీ చేయడమే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని అక్రమ కట్టడాలపై మున్సిపాలిటీలో పలుమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం పాటించడం వెనుక వారి సొంత జోబులు నింపుకోవడమేనని అన్నారు. పర్మిషన్ లేని కట్టడాలను తక్షణమే నిర్మూలించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్ తెలిపారు.



# కొత్తగూడెం పట్టణంలోని సూపర్ బజార్ ప్రాంతంలో అశోక్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో సేమియా పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 21.**

కొత్తగూడెం టౌన్ రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు సేమియా పంపిణీ చేశారు. రంజాన్ పండగను సోదరభావంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో స్టాండ్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని, అందరూ ఆనందంగా పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా సేమియా పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ ఆటో స్టాండ్కు చెందిన ఆటో డ్రైవర్లు, స్థానికులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సేమియా పంపిణీతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్.కె. మౌలాలి. కనకం, సూరిబాబు చొల్లంగి . శ్రీనివాస్ . బి. రమేష్ ఎం. రమేష్ శ్రీను ప్రభాకర్ సోఒన్ బాబు పి. ఉదయ్ కుమార్ గట్టయ్య గోవిందు అమల్ రాజ్ సములు సత్తులు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




# మృతుడికి నివాళులు అర్పించిన బీజేపీ మండల కార్యదర్శి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్, మార్చి 21.**

బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల సహాయ కార్యదర్శి డేరంగుల రాంబాబు తండ్రి డెరంగుల వెంకటేశ్వర్లు శనివారం అనారోగ్యంతో మరణించారని తెలుసుకున్న బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు భౌతికకాయాన్ని పరామర్శించి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు.వారి వెంట నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# చౌదర్ పల్లి లో ఘనంగా రంజాన్ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, 21 మర్చి నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా, మండల పరిధిలోని చౌదర్ పల్లి లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రంజాన్ వేడుకలకు నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ.రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని నాయిని నవీన్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని చెప్పారు.కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం రంజాన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం ఈద్గా నిర్మాణానికి ఎన్ ఎన్ ఆర్ వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి ముస్లిం సోదరులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ శ్రీశైలం, కొమ్ము సురేష్, అమీర్పేట రాజు, అల్తాఫ్, లకుమల్ల ఆనంద్ సన్నాయిలా జగన్, ప్రభాస్, విజేందర్, తారక్, ఇలియాస్, శివ,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బండి సంజయ్

- మేళతాళాలతో కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు
- ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

లికేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం కొండగట్టుకు వచ్చారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లతో కలిసి అంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి రాకను పురస్కరించుకుని మేళతాళాలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అంజన్న ఆలయం చుట్టూ బండి సంజయ్ ప్రదిక్షణలు చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోకి వెళ్లిన బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా కప్పి ఆశీర్వచనం అందించారు.





# చౌక ధరకే మెడిసిన్

## ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలను వినియోగించుకోండి
## కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన
## కరీంనగర్ డాక్టర్ స్ట్రీట్స్ లో "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని" ప్రారంభించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో మెడిసిన్స్ కొనుగోలు సామాన్య ప్రజలకు భారంగా మారిన నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా పీఎం జన ఔషధి కేంద్రాల్లో దొరికే చౌక మందులను వినియోగించుకోవాలని కోరారు. ఈరోజు కరీంనగర్ లోని ముకరంపుర డాక్టర్ స్ట్రీట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రం"ను ప్రారంభించారు. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. దీంతోపాటు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మెడిసిన్స్ కొనుగోలు చేయాలంటే అత్యంత ఖరీదైన వ్యవహారమైందన్నారు. మెడిసిన్ కొనుగోలు చేసే స్థోమత లేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాధలు, ఆర్థిక కష్టాలు తెలుసు కాబట్టే నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు" తెరిచి చౌక ధరకే మెడిసిన్స్ అందిస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలు అంటే ప్రభుత్వం తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ స్టోర్లు అని, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన అనే పథకం కింద నిర్వహించబడుతున్నాయని తెలిపారు. బ్రాండెడ్ మందులపై ఖర్చు తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకే మందుల అందుబాటులో ఉంచడం, ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడంతోపాటు ప్రజలను జనరిక్ మెడిసిన్ వాడకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం ఈ జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.





# బడ్జెట్ లో దీజ లకు కేటాయింపు తీవ్ర అన్యాయం

- BRS పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 21, పినపాక ప్రతినిధి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం ఒకవైపు 42% రాజకీయ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగామోసం చేశారు.బడ్జెట్లో బీసీలకు కేవలం ₹12,511 కోట్లుమాత్రమే కేటాయించడం ద్రోహం. ప్రతి సంవత్సరం ₹20 వేల కోట్లు ఇస్తామని చెప్పి ,మూడు బడ్జెట్లలో కలిపి కేవలం₹3,116 కోట్లుమాత్రమే కేటాయించారు.బీసీలను ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారు. దీజలు రాష్ట్రానికి వెన్నెముక కానీ బడ్జెట్‌లో పూర్తి న్యాయం లేదా? సంఖ్యలో ఎక్కువ కానీ ప్రాధాన్యంలో తక్కువ ఇదే దీజల పరిస్థితి తక్షణమే బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. కేటాయింపులు కాదు అమలు చూపించండి చాలావరకు బీసీ హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ అయి కొంతమంది విద్యార్థులు చనిపోవడం వల్ల విద్యార్థులు హాస్టల్ అంటేనే భయపడే పరిస్థితికి చేరుకున్నారు. స్కాలర్షిప్లు ఆలస్యం అవుతున్నాయి దాని ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం లో బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూడడమే కాకుండా వారి కులవృత్తులకు సహాయాన్ని మాత్రం మరిచింది అని అన్నారు.

# వ్యాపారాలు నడవక బేంబేలెత్తి పోతున్న దుకాణదారులు

## బోణి లు కూడా కాక పోయే ఇలా అయితే కష్టమే

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 21, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో వ్యాపారాలు గత పది సంవత్సరాల క్రితం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండేది ఇప్పుడు వ్యాపారం లేక ఉపాధి అవకాశాలు లేకపోవడం తో వలసలు, మూసివేతలు ఎక్కడ చూసినా టూ- లెట్ బోర్డు. మణుగూరు పట్టణంలో వ్యాపార పరిస్థితి అంతే మణుగూరులో వ్యాపారాలు లేక దుకాణాలు వెలవెల పోతున్నాయి. భద్రాద్రి పవర ప్లాంట్ నిర్మాణ దశలో పట్టణంలో ఎక్కడ అద్దెకు ఇల్లు దొరికే పరిస్థితి లేదు. కానీ నేడు పట్టణంలో ఎక్కడ చూసినా టు -లేటు బోర్డులు దర్శనమిస్తున్నాయి.ఆన్లైన్ డెలివరీలే కారణమా? వ్యాపారులు ఇంటర్నెట్ ఆన్లైన్ డెలివరీలే కారణమంటూ వ్యాపారాలు ఆవేదన వ్యకం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండడంతో ఇంట్లోనే కూర్చుని ఆన్లైన్ లోనే ఆర్డర్,షిపింగ్ చేస్తున్నారు. బోణిలు కూడా కాకపోయే ఇలా అయితే బ్రతకడం కష్టమే వేలకు వేలు అద్దెలు చెల్లిస్తున్న కనీసం భోనీలు కూడా కావడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యకం చేస్తున్నారు. చిరు ప్రయత్నంగా వినియోగదారులను ఆకట్టుకునేందుకు పట్టణంలోని కొంతమంది వ్యాపారులు ట్రాఫిక్ కు అతరాయం కలగకుండా షాపుల ముందు చిన్నచితక బోర్డులు, ట్రాఫిక్ ఎటువంటి అతరాయం కలగకుండా వైట్ గీత లోపలికే .. తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకుంటున్నామని సంబంధిత మున్సిపాలిటీ, పోలీస్ శాఖ అధికారులు దయ చూపాలని లేనిపక్షంలో చిరు వ్యాపారులు సైతం మూతపడే, వేరే ప్రాంతానికి వలస పోయే ప్రమాదం ఉందని స్వానిక వ్యాపారులు వాపోతున్నారు. వ్యాపారాలు నడవలేక స్థానిక వ్యాపారులు దివాలా తీస్తున్నారు. షాపులు ఖాళీ చేస్తూ.. జీవనోపాధికి వేరే పనులు కోసం మరో చోటికి తరలిపోతున్నారు.ఆన్‌లైన్ డెలివరీలే కారణమా?మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలం వ్యాపారాలు ఇంట్లో దివాళా తీయడానికి ఆన్‌లైన్ డెలివరీలే కారణమంటూ



వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్వాడీలు వ్యాపారం కూడా స్థానిక వ్యాపారులు దివాలా తీయాడానికి మరో కారణం ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండడంతో ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్ లోనే ఆర్డర్, షాపింగ్ చేస్తున్నారు. టూత్ బ్రష్ నుండి సూది, ఫుడ్, మొబైల్స్, చప్పల్స్, మెడిసిన్, బట్టలతోపాటు మనకు అవసరం ఉన్న ప్రతి వస్తువు ఆన్‌లైన్ లో దొరుకుతుంటే కస్టమర్లు దుకాణాలకు ఎందుకు వస్తారని వ్యాపారులు వాపోతున్నారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టి, వేలకు వేలు కిరాయి ఖర్చు చేసి వ్యాపారాలు ఆన్‌లైన్ డెలివరీ తమ జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని వ్యాపారులు వాపోతున్నారు. గల్లీలోని దుకాణాలు ఆన్‌లైన్ దెబ్బతో కనుమరుగవుతున్నాయి.

# నూతన బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు అధిక ధరలకు వాటర్ బాటిల్స్ అమ్మిన షాపులకు జరిమానా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 21**

ఖమ్మం నూతన బస్టాండ్‌లో ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లో ఉన్న కొన్ని షాపులు వాటర్ బాటిల్స్‌ను నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఆయన స్వయంగా షాపులను సందర్శించారు.ఈ సందర్భంగా షాపులలోని వాటర్ బాటిల్స్‌ను కొనుగోలు చేసి ధరలను పరిశీలించిన డిపో మేనేజర్, అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించి సంబంధిత షాపులపై జరిమానాలు విధించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత ధరలకే వస్తువులు విక్రయించాలని షాపు యజమానులకు ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రయాణికులు కూడా ఎక్కడైనా అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే ఆర్టీసీ అధికారులకు తెలియజేయాలని సూచించారు.



# పెద్ద షాపూర్ లో ముస్లింలతో చెక్కల ఎల్లయ్య అలై బలై!

**శంషాబాద్. మార్చ్ 21. నేషనలిస్ట్ వాయిస్**

ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం అనంతరం జరిగే సామూహిక ప్రార్థనల తర్వాత శనివారం రంజాన్ ఈద్ నిర్వహించుకున్నారు. ముస్లింలు పెద్ద షాపూర్ లోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఒకరినొకరు కలుసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. శంషాబాద్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియజేశారు. పెద్ద షాపూర్ మౌల్వి అబ్దుల్ హన్నన్. జావేద్. సల్మాన్ తదితరులతోపాటు ముస్లిం మత పెద్దలు యువకులు ఆయన నివాస గృహానికి వెళ్లి ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ సందర్భంగా చెక్కల ఎల్లయ్య చంద్రశేఖర్ ముదిరాజ్ ముస్లింలకు రంజాన్ ముబారక్ తెలియజేయడంతో పాటు అందరూ సమాజంలో కలిసిమెలిసి జీవించాలని ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవిస్తేనే గ్రామం మరింత అభివృద్ధి సాధించగలుగుతుందని తద్వారా దేశం అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. విద్వేషాలను విడిచిపెట్టి అందరూ కలిసిమెలిసి జీవించాలని వారికి సూచించారు.





# ఎర్ర బస్సు కోసం ఎదురుచూపులు నా పల్లె

**చిట్యాల మార్చి 21 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**


చిట్యాల మండలంలోని ఉమ్మడి నైన్ పాక గ్రామంలో గల వరికోలుపల్లి నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది కానీ ఆ గ్రామానికి గ్రామం ఏర్పడిన నుండి ఇప్పటివరకు ప్రజలు ఎర్ర బస్సు కోసం ఎదురుచూపులు తప్పడం లేదు అని ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నూతన గ్రామపంచాయతీగా ఏర్పడి పాలకవర్గం పరిపాలన చేపట్టిన కూడా ఏ ఒక్క పాలకుడు మా గ్రామానికి ఎర్ర బస్సును తీసుకు రవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం నూతన గ్రామపంచాయతీ ఏర్పడింది కానీ గ్రామంలో ఎలాంటి సౌకర్యాలు లేవని గ్రామ ప్రజలు నూతన పాలకవర్గం ఆరోపిస్తున్నారు గ్రామంలో గ్రామస్తులు వృద్ధులు వికలాంగులు వితంతులు పెన్షన్ కోసం తమ గ్రామం నుండి నైన్ పాక గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళవలసి వస్తుందని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు అలాగే గ్రామంలో ఇప్పటివరకు ప్రభుత్వ పథకాల లో భాగంగా రేషన్ బియ్యం కోసం కూడా నైన్ పాక గ్రామానికి వెళ్లి తీసుకొని రావాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు గ్రామంలో చదువు కోసం విద్యార్థులు రోజు ఉదయం సాయంత్రం విద్య కోసం మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకోవలసి వస్తుందని విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని మా గ్రామానికి ఉదయం సాయంత్రం వేళల్లో కనీసం ఒక బస్సును నడిపించాలని వేడుకుంటున్నారు ప్రజల అవసరాల మేరకు ప్రయాణం చేయవలసి వస్తే మూడు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లడం తప్పడం లేదని వరికొల్ పల్లి గ్రామానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ భూపాలపల్లి డిపో మేనేజర్ మా గ్రామం పై ప్రేమ చూపి కనీసం ఒక బస్సు నైనా మా గ్రామానికి వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థులు కోరుకుంటున్నారు





# నాలుగు గంటల సినిమా..దమ్ముండాల్సిందే

## దురంధర్ -2 మూవీ అద్భుతం అన్న రాజమౌళి



రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధార్ తెరకెక్కించిన 'ధురంధర్ 2: ద రివెంజ్' చిత్రంపై టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ సినిమా చూసిన జక్కన్న ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. నాలుగు గంటల సినిమా తీయాలంటే దమ్ముండాలని పేర్కొన్నారు. ఈ చిత్రం మొదటి భాగం కంటే స్కేల్ మరియు ఎమోషన్ పరంగా అద్భుతంగా ఉందని, తనకు 'ధురంధర్ 1' అంటే చాలా ఇష్టమని కానీ సీక్వెల్ దానిని మించిపోయిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ముఖ్యంగా 4 గంటల సుదీర్ఘ నిడివి ఉన్నప్పటికీ, ప్రేక్షకులను సీటు నుంచి కదలకుండా చేయడంలో దర్శకుడు ఆదిత్య ధార్ విజయం సాధించారని, ఇది ఒక గొప్ప సాహసమని రాజమౌళి కొనియాడారు. రణవీర్ సింగ్ నటనను ప్రస్తావిస్తూ, షెడ్ లో చెల్లెలితో వచ్చే సన్నివేశం ఒక 'మాస్టర్‌క్లాస్ ఇన్ యాక్టింగ్' అని, హమ్జా మరియు జస్కీరత్ పాత్రల్లో ఆయన మెస్మరైజ్ చేశారని అభినందించారు. అలాగే ఆర్. మాధవన్ దేశం నిస్సహాయతను తన నటనతో అద్భుతంగా పండించారని రాజమౌళి ప్రశంసించారు.సినిమాలోని రైటింగ్, మ్యూజిక్, వరల్డ్ డిజైన్ వంటి సాంకేతిక అంశాలు కూడా అద్భుతంగా కుదిరాయని ఆయన వెల్లడించారు. మరోవైపు ఈ భారీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద కూడా సునామీ సృష్టిస్తోంది, కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.350 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు తిరగరాస్తోంది.



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లీడ్ రోల్‌లో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ23'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమా ఇండియన్ సినీవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనుండగా, సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ వీడియోతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. బన్నీ వాస్‌తో పాటు నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో ప్రస్తుతం పలు ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ పేర్గు ÷నైల్ అయిందని ప్రచారం జరుగుతుండగా, తాజాగా మరో స్టార్ హీరోయిన్ పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ వార్తలు పుకార్లుగానే ఉన్నప్పటికీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి పెరుగుతోంది. ఒకవేళ ఈ కాంబినేషన్ నిజమైతే, ఇది పాన్ ఇండియా స్థాయిలో మరింత క్రేజ్ తెచ్చే ప్రాజెక్ట్ అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఎఎ23పై భారీ అంచాలు

# శంబాల దర్శకుడితో సందీప్ కిషన్ మూవీ

యువ కథానాయకుడు సందీప్ కిషన్ తన కెరీర్‌లో మరో మైలురాయి లాంటి ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవలే 'శంబాల' చిత్రంతో సూపర్ హిట్ అందుకుని ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు అదే స్థాయి భారీ కాన్సెప్ట్‌తో సందీప్ కిషన్‌ను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు అనే పవర్‌ఫుల్ మరియు ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, ఇది ఒక గొప్ప చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యం ఉన్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభిమోజు మరియు మహీధర్ రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాల కంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందీప్ కిషన్, ఈ ఎపిక్ సాగాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను విస్తరించుకోనున్నారు.

# పెళ్లిపీటలు ఎక్కిన పునర్నవి




తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి పునర్నవి భూపాలం తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. 'ఉయ్యాల జంపాల' సినిమాతో తెలుగు తెరపై అడుగుపెట్టిన ఈ భామ, తన అమాయకత్వం, సహజమైన నటనతో మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది. పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన ఆమె పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుని, ఆమెను ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో కొంతకాలం సినిమాలకు దూరమైంది. ఈ సమయంలోనే బుల్లితెరపై 'బిగ్ బాస్ తెలుగు'లో పాల్గొని మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆమెకు మంచి గుర్తింపు లభించడంతో పాటు అభిమాన వర్గం కూడా పెరిగింది. నిజానికి సినిమాల కంటే ఈ కార్యక్రమం ద్వారానే ఆమెకు ఎక్కువ ప్రాచుర్యం లభించింది. అయితే, వచ్చిన అవకాశాలను పక్కనపెట్టి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు నిర్ణయించుకుంది పునర్నవి. లండన్‌లో చదువులు కొనసాగిస్తూ, పూర్తిగా తన విద్యపై దృష్టి పెట్టింది. అయినప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి అభిమానులతో తన అనుభవాలను పంచుకుంటూ ఉండేది. ఇటీవల డిసెంబర్ నెలలో తాను ప్రేమించిన వ్యక్తితో నిశ్చితార్థం జరిగినట్లు ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ వార్తతో ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. మార్చి 20న ఆమె తన ప్రియుడు హేమంత్ వర్మను వివాహం చేసుకుంది. హేమంత్ వర్మ ప్రముఖ ఫోటోగ్రాఫర్‌గా గుర్తింపు పొందిన వ్యక్తి. వీరిద్దరూ చాలా కాలంగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వివాహ వేడుకను చాలా సింపుల్‌గా, కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల మధ్య నిర్వహించారు. ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుకకు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. ప్రస్తుతం ఈ జంటకు సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నపునర్నవి ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఇక భవిష్యత్తులో ఆమె మళ్లీ సినిమాల్లోకి వస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656